ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 46 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదివారం 15 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02

## అరణ్యమే వేదిక.. గిరిజనమే అతిథులు



"గత ప్రభుత్వం కనీసం సమస్యలు కూడా విన్న పరిస్థితులు లేవు. మీరెవరూ నన్ను కలిసి రోడ్లు వేయాలని కోరలేదు. మీ కష్టాలు చూసే రహదారుల నిర్మాణానికి ఉపక్రమించా. సరైన రహదారి లేకుండా ఇబ్బంది పడుతుంటే చూసి తట్టుకోలేకపోయా. ఎవరికి ఏ సమస్య ఉన్నా నాతో పంచుకోండి. ప్రజల కష్టాలు విని పరిష్కరించేందుకు మీ ముందుకొచ్చా". -పవన్‌కల్యాణ్



- పాడేరు నియోజక వర్గంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం
- మారుమూల గిరిజన గ్రామం ఓనూరులో పార్టీ పతాకం ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్
- సంప్రదాయ రీతిలో పవన్ కళ్యాణ్ కి స్వాగతం పలికిన అడవి బిడ్డలు
- అడవితల్లి బాట పథకంలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో వేసిన బీటీ రోడ్లను స్వయంగా పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి
- గిరిశిఖర గ్రామాల్లో 18 నెలల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్డు
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తాం... అభివృద్ధి చేసి చూపిస్తాం -





## సంప్రదాయబద్ధంగా దేవాన్ష్ నూతన వస్త్ర బహుకరణ వేడుక







## కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించాలి

- మంత్రులకు సీఎం దిశానిర్దేశం
- స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించాలన్న సీఎం
- ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్న చంద్రబాబు
- సీట్ల సర్దుబాటు తదితర అంశాలపై ఎప్పడికప్పుడు సమాచారం ఇస్తామని వెల్లడి

## మమత సర్కార్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది

బంగాల్‌లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు: మోదీ

ఎన్నికల వేళ బంగాల్‌లో రూ. 18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోదీ

ఎన్నికల వేళ ఘాటు విమర్శలు

నౌకాయనం అభివృద్ధి కోసం



## తిరుమలకు పోటెత్తిన భక్తులు

- శ్రీవారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు
- అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ
- అలిపిరి వద్ద భారీగా బారులు తీరిన వాహనాలు



తిరుమలకు సాధారణంగానే భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఇక వరుస సెలవులు వస్తే అది మరింతగా పెరుగుతోంది. వారాంతపు సెలవులు కావటంతో తిరుమల దారులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శనివారం శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. సొంత వాహనాల్లో తరలి రావటంతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీ ఆలస్యమవుతోంది. ఫలితంగా అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరాయి. టీటీడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూనే వాహన రద్దీని నియంత్రిస్తున్నారు.

## ఆరని యుద్ధ జ్వాలలు

- ఖర్గ్ దీవిపై అమెరికా దాడి
- ఐదు రీఫ్యూయలింగ్ విమానాలను ధ్వంసం చేసిన ఇరాన్
- సౌదీపై కొనసాగుతున్న క్షిపణి, డ్రోన్ దాడులు
- షరతులకు ఓకే అంటేనే యుద్ధాన్ని ముగిస్తాం : ఇరాన్ రాయబారి ఫతాలీ
- హోర్ముజ్‌ను దాటిన రెండు భారత ఎల్పీజీ ట్యాంకర్లు
- మొజ్తాబాను పట్టిస్తే పది మిలియన్ డాలర్లు : అమెరికా ఆఫర్
- ఆర్థిక-చమురు ఆదాయాలకు కీలకం
- ప్రతీకారం తప్పదు : ఇరాన్
- ఎల్పీజీ ట్యాంకర్లకు గ్రీన్‌సిగ్నల్
- భారత్ మా మిత్రదేశం : ఇరాన్ రాయబారి
- ప్రపంచాన్ని ప్రాధేయపడుతోంది : అమెరికాపై ఇరాన్ వ్యంగ్యాస్త్రాలు
- మొజ్తాబా ఆచూకీ చెబితే 10మిలియన్ డాలర్లు : అమెరికా ఆఫర్
- ఖర్గ్ చమురు సౌకర్యాలకు ఎలాంటి నష్టం జరగలేదు : ఇరాన్ మీడియా స్పష్టత
- ట్రంప్ ప్రకటనపై ఫార్స్ వార్తా సంస్థ స్పష్టత
- సముద్రమార్గంలో అమెరికా మెరైన్ దళాలు
- దాడులు ఆపే ప్రసక్తే లేదు : ఇజ్రాయిల్
- డాలర్ ఆధిపత్యానికి ఇరాన్ చెక్?

మధ్యప్రాచ్యంలో ఎగిసిపడుతున్న యుద్ధ జ్వాలలు రెండు వారాలు గడిచినా చల్లారేలా లేవు. పదిహేనవ రోజైన శనివారం కూడా దాడులు, ప్రతి దాడులతో ఆ ప్రాంతం అట్టుడికిపోయింది. ఇరాన్‌కు యాభై కిలోమీటర్ల దూరంలో పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న ఎనిమిది కిలోమీటర్ల



## మూసీ సుందరీకరణకు వ్యతిరేకం కాదు

- ప్రజల సొమ్ము దోచుకుంటామంటే ఊరుకోం
- డీపీఆర్ లేకుండా ప్రజల ఇండ్లకు మార్కింగ్ ఎట్లా ఇస్తారు
- బఫర్ జోన్ పేరుతో పేదలను తరిమికొడుతున్నారు
- సీఎం రేవంత్‌రెడ్డి మాటల విలువ జీరో
- 3,300 ఎకరాల పేదల భూములపై కన్ను
- కాంగ్రెస్‌కు కూల్చడం తప్పా నిర్మాణం తెలియదు
- మూసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మూసీ సుందరీకరణకు, అభివృద్ధికి తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్షల కోట్ల అవినీతి ప్రణాళికలకు వ్యతిరేకమని, కచ్చితంగా అవినీతిని అడ్డుకుంటామని తెలిపారు.

# అరణ్యమే వేదిక.. గిరిజనమే అతిథులు

- జలజీవన్ మిషన్ ద్వారా రక్షిత మంచి నీరు అందిస్తాం
- మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తాం... అభివృద్ధి చేసి చూపిస్తాం
- గత ప్రభుత్వం నిధుల మళ్లింపే ఏజెన్సీ వెనుకబాటుకు కారణం
- గిరిశిఖర గ్రామాల్లో 18 నెలల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు
- జలజీవన్ మిషన్ ద్వారా రక్షిత మంచి నీరు అందిస్తాం
- నందిగరువు 'మాట – మంతి' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అడవి నాకు అమ్మలాంటిది... అరణ్యాన్ని నమ్ముకొని బతికే గిరి బిడ్డలు నా తోబుట్టువులు అని చెప్పే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ మాట ఆచరణలో చూపించారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పచ్చటి అడవి మధ్యలో, గిరిపుత్రులే ముఖ్య అతిథులుగా నిర్వహించారు

**కూటమి సర్కారు పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం'.**

మీ కష్టాలు వినడానికి... సమస్యలు తీర్చడానికి... కన్నీరు మీ గడప తొక్కకుండా చూడటానికి మేము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాం. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకోవడానికి కూడా ప్రజలు భయపడేవారు. కష్టాలు చెప్పుకోవడానికి అప్పటి ఎమ్మెల్యే దగ్గరకు వెళ్తే... మీ ఊరు ఎక్కడుంది? అనే స్థాయి నుంచి... మీ సమస్యలు తెలుసుకోవడానికి మొత్తం ప్రభుత్వ యంత్రాంగమే మీ ముందుకు వచ్చేలా పాలనను ప్రక్షాళన చేశామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టపడే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడితే... మేం మరింత ఉత్సాహంగా పని చేస్తాం. మీరు సమస్యలు చెప్పుకోవడానికి రోడ్ల మీదకు రాక ముందే పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటామని చెప్పారు.

శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో గిరిజనులతో నిర్వహించిన'మాటా మంతి' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకీ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. 40 గడపలు ఉన్న నందిగరువు గ్రామానికి దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి రోడ్డు వేయించాం. గిరిశిఖర గ్రామాల్లో గర్భిణీలు పడుతున్న ఇబ్బందులు చూడలేక, ఏజెన్సీలో డోలీ మోతలు కనిపించకూడదని కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మిస్తున్నాము.

మీరు ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఏనాడూ మీ గ్రామానికి రాలేదు. మీ కష్టం వినలేదు. వారి హయాంలో నిధులు మళ్లించారు తప్పితే... ఏనాడు కూడా అభివృద్ధి ఊసే ఎత్తలేదు. జలజీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే గిరిజన గ్రామాల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు వేశాం. గిరిశిఖర ప్రాంతాల్లో వేయాల్సిన రోడ్లు ఇవ్వాల్సిన నీళ్లు కట్టించాల్సిన పాఠశాల భవనాలు ఇంకా ఉన్నాయి. రాబోయే కాలంలో నిబద్ధతతో వాటన్నింటినీ పూర్తి చేస్తాం. ఈ ప్రాంతంలో కూటమి అభ్యర్థులు గెలవకపోయినా ఎక్కడా వివక్ష చూపించలేదు

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు లక్షలాది మంది మధ్య జరుపుకోవచ్చు. కానీ అరణ్యం మధ్యలో 40 ఇళ్లు మాత్రమే ఉన్న మారుమూల గిరిజన గ్రామంలో జరుపుకోవాలని ఇక్కడికి వచ్చాను. ఈ ప్రాంతంలో ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. 70 ఏళ్లుగా రోడ్డు చూడని గ్రామానికి ఈ రోజు రోడ్డు వేయించాం. నేనే స్వయంగా వచ్చి నాణ్యతను పరిశీలించాను. ఇక్కడి ప్రజలు, యువత అండగా నిలబడితే అభివృద్ధి ఎలా ఉంటుందో మేము చేసి చూపిస్తాం.

ఈ ప్రాంతంలో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులు గెలవకపోయినా, మేము ఎక్కడా వివక్ష చూపించలేదు. కూటమి ప్రభుత్వం– మీరు ఓట్లు వేశారా? లేదా అని చూడదు. మీరు బాగుండాలని మాత్రమే పని చేస్తుంది. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ఇలాంటి మారుమూల గిరిశిఖర ప్రాంతాలకు రావాలంటే నాయకులు భయపడుతుంటారు. ప్రజల కోసం పని చేసే నాకు అలాంటి భయాలు లేవు. మీ కోసం ఎలాంటి ప్రాంతానికైనా వస్తాను. గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లకుండా అభివృద్ధి చేసి చూపిస్తాము అన్నారు.

మాటా–మంతి కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ గ్రామ సమస్యలు పవన్ కళ్యాణ్ కి దృష్టికి తీసుకొచ్చారు. వాటిని అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించారు. ఓనూరు ప్రాథమిక పాఠశాలను స్వయంగా పరిశీలించిన మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలంటే ఓనూరు వెళ్లాలని నందిగరువు గ్రామస్థులు తమ వేదనను చెప్పగానే... నందిగరువు గ్రామంలోనే ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. వీబీ జీరామ్ జీ పథకం నిధులతో ఓనూరు -- కొత్తపలం రోడ్డుకు అనుమతులు ఇచ్చారు. అలాగే కొత్తపలంలో అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నర్తనపల్లి, ఓనూరు గ్రామాల్లో మ్యాజిక్ డ్రైయిన్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాలను గుర్తించి జల్ జీవన్ మిషన్ పథకం నిధులతో సమస్యను పరిష్కరిస్తాం. జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య , రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణంశివశ్రీనివాసరావు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ బాలు నాయక్, ఐ.టి.డి.ఎ. పీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరని యుద్ధ జ్వాలలు

పొడవైన ఖర్గ్ దీవిపై అమెరికా సేనలు బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ నుంచి చమురు ఎగుమతులన్నీ దాదాపుగా ఈ దీవి మీదుగానే జరుగుతుంటాయి. ఖర్గ్ దీవి ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టు వంటిది. దీనిలోని సైనిక లక్ష్యాలన్నింటినీ పూర్తిగా ధ్వంసం చేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. అమెరికా– ఇజ్రాయిల్ సేనలు సైనిక చర్యలు ప్రారంభించిన తర్వాత ఇవే అత్యంత శక్తివంతమైన బాంబు దాడులని ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ ఇరాన్‌లోని సుమారు ఐదు వేల లక్ష్యాలపై దాడులు జరిగినప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ దళాలు ఖర్గ్ దీవి వైపు చూడలేదు. ప్రస్తుతానికి దీవిలోని చమురు మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోలేదని ట్రంప్ చెప్పారు. అయితే హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల ప్రయాణానికి ఇరాన్ కానీ, వేరెవరైనా కానీ ఆటంకం కలిగిస్తే తాను కూడా తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకుంటానని హెచ్చరించారు.

**ఆర్థిక-చమురు ఆదాయాలకు కీలకం :** ఖర్గ్ దీవిని ఇరాన్‌కు చెందిన అత్యంత కీలక ఆర్థిక లక్ష్యంగా భావిస్తారు. ఇరాన్ ఆర్థిక, చమురు ఆదాయాలలో ఈ దీవి ప్రధాన పాత్ర పోషిస్తోంది. అక్కడ పెద్ద ఎత్తున చమురు నిల్వలు ఉన్నాయి. ఖర్గ్ దీవి నుంచి పైప్‌లైన్లు నిర్మించి ఇరాన్‌లోని అతి పెద్ద చమురు, గ్యాస్ క్షేత్రాలతో అనుసంధానించారు. ఈ దీవి ద్వారా ఏటా 950 మిలియన్ బ్యారల్స్ ముడి చమురు రవాణా అవుతోంది. ఖర్గ్‌లో ట్యాం కర్లు చమురును నింపుకొని భారత్, చైనా వంటి ఆసియా మార్కెట్లకు చేరవేస్తుంటాయి. దీవిలోని చమురు మౌలిక సదుపాయాలపై బాంబు దాడులు జరిగితే ఇరాన్ నుంచి జరిగే రోజువారీ ముడి చమురు ఎగుమతులలో 90 శాతం నిలిచిపోతాయి. ఫలితంగా చమురు ధరలు అందుబాటులో లేకుండా పోతాయి. 2024లో చమురు అమ్మకాల ద్వారా ఇరాన్ రూ.7.2లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో ఎక్కువ భాగం ఖర్గ్ నుంచి ముడి చమురు విక్రయం ద్వారా లభించిందే. అందుకే ఇప్పటి వరకూ అమెరికా, ఇజ్రాయిల్ సేనలు ఆ దీవి వైపు చూడలేదు. తాజా దాడిలో చమురు మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం వాటిల్లనప్పటికీ బ్యారల్ ముడిచమురు ధరలు 150 డాలర్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇరాన్‌కు ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉన్న ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకునే అవకాశాలపై శ్వేతసౌధంలో ఇటీవల అమెరికా అధికారులు సమాలోచనలు జరిపారు. ఖర్గ్ దీవిపై జరిగిన దాడి నేపథ్యంలో యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

**ప్రతీకారం తప్పదు : ఇరాన్**

అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని, దెబ్బకు దెబ్బ తీస్తామని ఇరాన్ ప్రకటించింది. అత్యాధునిక ఆయుధాలతో శత్రువులపై దాడి చేస్తామని తెలిపింది. ఇరాన్ దాడుల కారణంగా అమెరికా వాయు సేనకు భారీ నష్టం జరిగింది. సౌదీ అరేబియాలోని అమెరికా వైమానిక స్థావరాలపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడిలో అమెరికాకు చెందిన ఐదు రీఫ్యూయలింగ్ విమానాలు ధ్వంసమయ్యాయి. అమెరికా అధికారులను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక ఈ విషయాన్ని తెలియజేసింది. సౌదీ అరేబియాలోని అమెరికా వైమానిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఐదు కేసీ–135 రీఫ్యూయలింగ్ విమానాల ట్యాంకర్లు దెబ్బతిన్నాయని ఆ పత్రిక చెప్పింది. తమ దేశంపై ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగిస్తోందని బహ్ రైన్ తెలిపింది. ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 124 క్షిపణులు, 203 డ్రోన్లు వచ్చి పడ్డాయని చెప్పింది.

# మూసీ సుందరీకరణకు వ్యతిరేకం కాదు



శనివారం రంగారెడ్డి జిల్లా రాజేందర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌సాగర్ ప్రాంతంలో 'మూసీ పునరుజ్జీవం–పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్' అనే కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాజేందర్‌నగర్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా కేటీఆర్ మాట్లాడారు.. పేదల భూముల విలువ ' జీరో ' అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు విలువ లేదని అన్నారు. పేదల భూముల విలువ రూ. లక్షా 50 వేల కోట్లని, ఆ విలువైన భూములపై కన్నేసిన ముఖ్యమంత్రి .. మూసీ ప్రణాళికను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. 'రాష్ట్ర ప్రభుత్వం బఫర్ జోన్ పేరు చెప్పి ప్రజలను భయపెట్టి వారి ఇండ్లను కూలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంట బఫర్ జోన్‌లో ఉన్నది నిజం కాదా, దాని గురించి ఎందుకు మాట్లాడటం లేదు. సీఎం సోదరుడి ఇల్లు హైదరాబాద్‌లో బఫర్ జోన్‌లో ఉంది. మంత్రుల ఫామ్‌హౌస్‌లు, ఇండ్లు కూడా బఫర్ జోన్‌లో ఉన్నాయి. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు' అని కేటీఆర్ ప్రశ్నించారు. 20ఏండ్ల కింద కట్టుకున్న అపార్ట్‌మెంట్లను, ఇండ్లను కూలగొడతా అంటున్న ముఖ్యమంత్రి ఇప్పుడు మూసీ బఫర్ జోన్‌లో కడుతున్న రియల్ ఎస్టేట్ సంస్థల అపార్ట్‌మెంట్‌లను మాత్రం ముట్టుకోను అనడంలో అర్థం ఏంటనీ ప్రశ్నించారు. ఒకటి, రెండు అపార్ట్‌మెంట్ వాసులకు ఇండ్లు కట్టించి తగిన స్థలం ఇస్తామని చెబుతున్న రేవంత్‌రెడ్డి, అదే సూత్రం అదే న్యాయం బాధితులందరికీ వర్తింపజేస్తారా అనే ప్రశ్నకు సమా ధానం చెప్పాలన్నారు. రేవంత్‌రెడ్డికి తమ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిన 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన పరిహారం ఎంతో అనే అంశంపై అవగాహన కూడా లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.16వేల కోట్లతో ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఎలాంటి డీటెయిల్స్ ప్లానింగ్ రిపోర్టు (డీపీఆర్) లేకుండా సోషల్ ఇంఫాక్ట్ స్టడీ, ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ స్టడీ వంటి నివేదికలు, ప్రజలతో ఎలాంటి చర్చలు లేకుండా ఇండ్లను కూలగొడతామని భయాందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా నదుల నీటి వినియోగం ప్రాజెక్టుల నిర్మాణం గురించి వివరిస్తే, రేవంత్‌రెడ్డి పీపీటీ ద్వారా ఎవరి ఇల్లు ఎట్లా కూలగొట్టాలి, ఎవరి భూములు ఎట్లా లాక్కోవాలి.. అనే విధ్వంసం గురించి పీపీటీ ఇచ్చారన్నారు. వందల కిలోమీటర్ల నమోమి గంగాకి ఖర్చు కేవలం రూ.42 వేల కోట్లు అయితే, 55 కిలోమీటర్ల మూసీకి రూ.1.50 లక్షల కోట్లు ఎందుకు ఖర్చవుతుందనే ప్రశ్నకు రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానందగౌడ్, సబితా ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు

వైభవంగా శ్రీవారి మెట్లోత్సవం: టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెట్లోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతిని పురస్కరించుకుని అలిపిరి పాదాల మండపం వద్ద నిర్వహించిన వేడుకల్లో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు లత, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో పాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన వెయ్యికి పైగా భజన మండళ్ల సభ్యులు మెట్లోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ అన్నమాచార్యుల వర్ధంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు సింగపూర్?కు చెందిన భాగ్యమూర్తి ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు పాల్గొన్నారు. కళాకారుల నృత్యాలు, చెక్కభజనలు, కోలాటాలతో అలిపిరి ప్రాంతం గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. అలిపిరి పాదాల మండపం నుంచి భజన బృందాలు సంప్రదాయ భజనలు చేస్తూ మెట్ల మార్గం ద్వారా తిరుమలకు చేరుకున్నారు. ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్ తెలిపారు. పూర్వం నుంచి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచి వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమన్నారు.

సర్వదర్శనానికి 18 గంటల సమయం: తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుంది. సర్వదర్శనం కంపార్టుమెంట్లు నిండి కృష్ణతేజ సర్కిల్ వరకు భక్తులు వేచి ఉన్నారు. శుక్రవారం వేంకటేశ్వర స్వామివారిని 67,264 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారికి 29,410 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.28 కోట్లు వచ్చినట్లు టీటీడీ ప్రకటించింది.

# కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించాలి

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సీట్ల సర్దుబాటు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తామని తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శుల పనితీరుపై ఏప్రిల్ రెండో తేదీన కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు ఇస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలపై చర్చ ముగిశాక మంత్రులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మంత్రులతో భేటీ అయ్యారు. దస్త్రాల పరిష్కారం, కీలక పనితీరు సూచీలు (కేపీఐ) లక్ష్యాలను చేరుకోవడం, సాధించిన విజాలు, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకోవడం, ఖర్చు చేయడంలో చూపించిన చొరవ వంటి అంశాలు ఆధారంగా శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేస్తున్నట్టు సీఎం తెలిపారు.

**మంత్రులకు సీఎం దిశానిర్దేశం:** అదే విధంగా వాటి ఆధారంగా ఎక్కడ లోపాలున్నాయో సమీక్షించుకుని, 2026–27లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ రెండేళ్లలో పరిస్థితులన్నీ ఒకదారికి తేగలిగామని, ఇక అభివృద్ధి ఊపందుకోవాలని, 2026–27 సంవత్సరం కీలక మైలురాయి కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, అధికారులు వారి శాఖలు, విభాగాలపై ఓనర్‌షిప్ తీసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. అంతేకాకుండా మంత్రులు విరివిగా క్షేత్ర పర్యటనలు చేయాలని, సమీక్షలు నిర్వహించాలని సూచించారు. చాలా మంది మంత్రులు వారి శాఖలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన విజయాల గురించి ప్రజలకు సమర్థంగా చెప్పలేకపోతున్నారని, సామాజిక మాధ్యమాల్ని సరిగ్గా వినియోగించుకోవడం లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. శాఖల పరిధిలో ఏం చేశామన్నది చెప్పుకోవాలి కదా అని మంత్రులకు హితవు పలికారు.

**మంత్రి లోకేశ్ సూచన:** వైఎస్సార్సీపీ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ఇప్పటికి కొంత గాడిన పెట్టగలిగామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ఇక మంత్రులు స్పీడ్ పెంచాలని, పనులన్నీ టేకాఫ్ కావాలని సీఎం స్పష్టం చేశారు. సాంకేతికతను వినియోగించి మెరుగైన ఫలితాలను సాధించగలమని సీఎం తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పంపించిన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంలో మంత్రులు వెనకబడుతున్నారని, దీన్ని సరిచేసుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు.

**జూన్ నాటికి వెలిగొండ పూర్తి చేస్తామన్న సీఎం:** జూన్‌కి వెలిగొండ ఫేజ్–1 ప్రాజెక్టుని పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులన్నీ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. రేపల్లె–అవనిగడ్డ ప్రాంతంలో కొన్ని చోట్ల కృష్ణా కరకట్ట బలహీనపడిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ చంద్రబాబు దృష్టికి తీసుకురాగా మొత్తం కరకట్ట ఎక్కడెక్కడ బలహీనంగా ఉందో గుర్తించి బలోపేతం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న తెలుగు సాంస్కృతిక కేంద్రానికి మంచి పేరు సూచించాలని కోరారు. ప్రపంచం నలుమూలలా తెలుగువారున్నారని తెలిపారు.

# సంప్రదాయబద్ధంగా దేవాన్ష్ నూతన వస్త్ర బహూకరణ వేడుక

**హైదరాబాద్: మార్చి 14** నారా, నందమూరి కుటుంబాలు సంస్కృతి–సంప్రదాయాలను గౌరవించడంలో ముందుంటాయి. నారా లోకేష్, బ్రాహ్మణిల ముద్దుల తనయుడు దేవాన్ష్ ధోతీ వేడుకను కుటుంబం మధ్యలో సాధారణంగా, శాస్త్రీయంగా నిర్వహించారు. తాతల మురిపెం.. అమ్మమ్మ, నాన్నమ్మల ఆశీస్సులు.. అమ్మానాన్నల ప్రేమ.. మేనమామ ఆత్మీయత.. బంధుమిత్రుల ఆశీస్సులతో .. దేవాన్ష్ నూతన వస్త్ర బహూకరణ వేడుక జరిగింది. హైదరాబాద్ నివాసంలో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య సంప్రదాయబద్ధంగా దేవాన్ష్‌కు నూతన వస్త్రాలు బహూకరించారు. సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందమయ జీవితం సాగాలని ఆకాంక్షిస్తూ దేవాన్ష్‌ను ఆశీర్వదించారు.

# మమత సర్కార్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది

అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్? ఎస్ఐఆర్? (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్?)ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్? ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్?కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్?లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు.

మరోవైపు, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ శరణార్థులకు పౌరసత్వం కల్పించడాన్ని అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. హిందూ శరణార్థులు తమకు ఓటు వేయరనే కారణంతోనే తృణమూల్ కాంగ్రెస్ ఇలా చేస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్? లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలపై టీఎంసీ దాడులకు దిగడం సిగ్గుచేటని మోదీ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోన్న, బంగాల్?కు 'మహా జంగిల్?రాజ్'? పాలనను తీసుకొచ్చిన మమతా సర్కార్?కు కౌంట్?డౌన్ ప్రారంభమైందని అన్నారు. నిరంకుశ టీఎంసీ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, 'మార్పు అనే తుపాను'ను ఆపలేదని పేర్కొన్నారు. బ్రిగేడ్ పరేడ్? గ్రౌండ్?లోని భారీ జనసమూహమే ఇందుకు నిదర్శనమన్నారు. బంగాల్?లో మళ్లీ చట్టబద్ధమైన పాలన వస్తుందని, అప్పుడు దురాగతాలకు పాల్పడిన టీఎంసీ నాయకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## ఘనంగా ఆత్మకూరులో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు.ఆత్మకూరులో నిర్వహించిన ఈ ఉచిత రక్తదాన శిబిరంలో 50 మంది స్వచ్ఛందంగా రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా నలిశెట్టి. శ్రీధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ13 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆత్మకూరులో మా జనసేన ని పిలుపుమేరకు ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించమని ఈ కార్యక్రమానికి పార్టీ జన సైనికులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం నిర్వహించాని తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు కార్యక్రమం జరుగుతుందని దీనిలో భాగంగా 10,231 మంది పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారని జిల్లాలోనే అగ్రగామిగా ఆత్మకూరు నియోజకవర్గం సభ్యత్వ నమోదు జరిగినందుకు పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు..

# వ్యత్యాసం

మనిషికి ప్రాణం పోసేదాన్ని
మందు అంటుంటారు
అదే మనిషి ప్రాణం తీసేదాన్ని
మందు అని అంటుంటారు
రెండింటి పేర్లు ఒకటే కదా!
చదివే పేర్లు ఒకేలా ఉన్నా
వాటి యొక్క గుణంలో మాత్రం
చాలా తేడా ఉన్నట్లుగా
మనిషి మనిషికీ మధ్య
ఎంతో వ్యాత్యాసం ఉంటుంది
చూసే దానికి మనుషులంతా
ఒకే రూపంలో ఉన్నా
ముఖ్యంగా వారి గుణాల్లో
అనేక తేడాలున్నాయి
కొన్ని పుట్టుకతోనే వస్తాయి
మరికొన్ని మాత్రం పరిస్థితుల
కారణం చేత వస్తుంటాయి.

కళ్ళు చూసే ప్రతి దృశ్యం
నిజామనుకోవడం తప్పు
చెవులు వినే ప్రతి మాట
అదే సత్యమని నమ్మడం
అంతకంటే పెద్ద తప్పు
తప్పు ఒప్పులు తెలుసుకొని
మనిషిగా మంచిగా నడుచుకో!



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో కడివేటి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా 50 మంది మహిళలకు చీరల పంపిణీ

నెల్లూరు జిల్లా, గూడూరు, ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవారంగంలో అడుగుపెట్టి, అధ్యక్ష స్థానాన్ని స్వీకరించి తనదైన శైలిలో లెక్కకు మిక్కిలి సేవా కార్యక్రమాలతోపాటు అనేక రకాల ప్రోత్సాహక కార్యక్రమాలు చేస్తూ అమావాస్య ఎరుగని చంద్రునిలా తాను వెలుగుతూ తన వెలుగులను తోటి వారికి పంచుతూ దిన దిన ప్రవర్తమానంగా ఎదుగుతున్న అనితర సాధ్యులు ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు శ్రీ కడివేటి చంద్రశేఖర్ గారి జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ ఆఫీస్ నందు గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారిచే మెగా రక్తదాన శిబిరం మరియు కేక్ కటింగ్ తదుపరి 50 మంది మహిళలకు చీరల పంపిణీ తదితర కార్యక్రమాలతోలతో శ్రీ కడివేటి చంద్రశేఖర్ జన్మదిన సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాతలకు ,ప్రగతి సేవా సంస్థకు దాతలుగా వ్యవహరిస్తున్న అందరికీ మరియు జన్మదినం సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులకు శ్రేయోభిలాషులకు మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరి ఆశీస్సులతో ఇక ముందు



కూడా ప్రగతి సేవా సంస్థని ముందుకు నడిపించడంలో మరింత శ్రద్ధ వహిస్తూ సేవల స్థాయిని పెంచుతానని అన్నారు. శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ గారు మాట్లాడుతూ కడివేటి చంద్రశేఖర్ గారి లాంటి వ్యక్తిత్వం ఉన్న వారు ఈ సమాజానికి చాలా అవసరమని , పేదలను గుర్తించి వారికి అన్ని రకాలుగా సహాయం చేయడం అభినందనీయమని ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన సంబరాలు ఎన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ షరీనా , మరియు ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కావలి జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కావలి :విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కావలి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి శ్రీ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి అళహరి సుధాకర్ మాట్లాడుతూ, 2014 మార్చి 14న శ్రీ పవన్ కళ్యాణ్ కొంతమంది సహచరులతో కలిసి ప్రారంభించిన జనసేన పార్టీ, నేడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో జనసేన ప్రస్తావన లేకుండా రాజకీయాలు జరగని స్థాయికి ఎదిగిందన్నారు. ఇది పవన్ కళ్యాణ్ ఆశయసాధనకు అంకితభావంతో పనిచేసిన నాయకులు, వీరమహిళలు, జనసైనికుల కృషి ఫలితమని తెలిపారు. కావలి నియోజకవర్గంలో 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం తనకు ఎంతో గర్వంగా ఉందని, తనకు సహకరించిన నాయకులు, వీరమహిళలు, జనసైనికులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, కావలి టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి, అల్లూరు మండల అధ్యక్షుడు కార్తీక్ శర్మ, అధికార ప్రతినిధి రుషికేశ్,



తోకల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి కోడింగారి శ్రీను, ఐటీ ఇంచార్జి పసుపులేటి బాలు, టౌన్ జనరల్ సెక్రటరీ తోట శరణ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ధైర్యంగా గత ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజల కోసం పోరాడుతూ ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కావలిలో అందరూ ఒక్కతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభసూచకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కావలి టౌన్ వార్డు అధ్యక్షులు, వీరమహిళలు, మత్స్యకార కమిటీ సభ్యులు మరియు జనసేన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఈనెల 16 ఒంటి పూట బడులు ప్రారంభం

**-మండల విద్యాశాఖ అధికారి అనిల్,కుమార్**



**విజ్ఞాన్ పత్రిక మణికుమార్ కారంపూడి మార్చి :14)** వేసవి తీవ్రత దృష్ట్యా ఈ నెల 16వ తేదీ నుంచి కారంపూడి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ యాజమాన్యాలు పాఠశాలలు ఒంటి పూట నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులు అనిల్ కుమార్, టి.రవికుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు సోమవారం అనగా 16వ తేదీ నుండి ఉదయం 7:45 నుండి గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించాలన్నారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించాలని వారు అన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంలో సీఆర్పీలు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.

## దగదర్తి మండలం, ప్యాడిసన్ పేట గ్రామంలో వెలసిఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ కోదండ రామస్వామి వారి మా జీవ్వజ ప్రతిష్ట



**దగదర్తి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** హనుమంత శిలాబింబత్రియ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఈరోజు ముఖ్య అతిథులుగా దగదర్తి మండల టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి రవీంద్ర నాయుడు శ్రీ వేము సురేంద్రబాబు, శ్రీమతి సృజన మరియు పాడిసన్ పేట గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర నాయుడు మేళతాళాలతో ఘనంగా ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జరిగిన పూజల్లో పాల్గొని స్వామి వార్ల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు

**-జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**
**-ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్ట్ పెన్షన్ స్కీమ్**
**-వెటరన్ జర్నలిస్ట్ లకు వారు కోరిన జిల్లాలో ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పిస్తాం**
**-జర్నలిస్ట్ లకు త్వరలో శుభవార్త చెప్తాం**
**-సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

అమరావతి : జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ కొలుసు పార్థసారథి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో జర్నలిస్టుల సంక్షేమానికి పలు పథకాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని కొలుసు పార్ధ సారధి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించామని త్వరలోనే వారికి శు



భవార్త చెబుతామని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం అవార్డుల పంపిణీ తో పాటు ప్రమాద బీమా సౌకర్యం,20 లక్షలకు హెల్త్ కార్డుల పరిమితి పెంచడంతో పాటు పలు జర్నలిస్ట్ సంక్షేమ కార్యక్రమాలపై త్వరలోనే విధి విధానము ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# సూళ్లూరుపేటలోని శ్రీ వెంకటేశ్వర జువెలెర్స్ షాపులో భారీ దోపిడి

**సూళ్లూరుపేట.... మార్చ్. 14/(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని కచేరి వీధిలోనీ శ్రీ వెంకటేశ్వర జువెలర్స్‌లో శనివారం మధ్యాహ్న సమయంలో షాపులో దోపిడి జరిగింది. ఓ దుండ గుడు కొను గోలు చేస్తున్నట్లుగా




నటిస్తూ కొంతసేపు అక్కడే తిరిగాడు. అనంతరం ఒక్కసారిగా షాపు యజమాని కళ్లలో కారం పొడి చల్లి బంగారు నగలను పట్టుకెళ్లాడు. కారం పొడి వల్ల యజమాని కొంతసేపు ఏమీ చూడలేని పరిస్థితి ఏర్పడడంతో దుండగుడు ఆ అవకాశాన్ని వినియోగించుకుని షాపులో ఉన్న సుమారు రూ.30 లక్షల విలువైన 916హాల్మార్క్ బంగారు నగలను అపహరించుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనతో కచేరి వీధి ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే సూళ్లూరుపేట పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. షాపు యజమాని మరియు అక్కడున్న వారిని విచారించారు. అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ దుండగుడిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు...

# ఎల్ వోసి చెక్కు అందజేత



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి చొరవతో కావలి పట్టణంలోని ముసునూరు కు చెందిన మంద చిన్నమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,02,991 ఎల్ వోసి చెక్కు మంజూరు కావడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ముసునూరు టీడీపీ నాయకులు, కావలి పట్టణ కార్యదర్శి బిట్రగుంట వెంకట్రావు చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. వైద్యానికి అవసరమైన ముందస్తు సహాయం అందటంతో బాధితులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్లపాటి సీతారామయ్య, గుంజి మహేష్, తురక మాధవ, మంద వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెం వాసిఅద్దంకి కార్తీక్ కు బీజేవై ఏం లో సముచిత స్థానం పట్ల, హర్షం

**కోవూరు /విడవలూరు / మార్చి విజ్ఞాన్)..** కోవూరు నియోజకవర్గం లోని విడవలూరు మండలం కంచరపాలెం గ్రామానికి చెందినయువ నేత అద్దంకి కార్తీక్ కు భారతీయ జనతా యువ మోర్చా (బీజేవై) లో జిల్లా ఐటి సెల్ కన్వీనర్ గా పార్టీ అధిష్టానం బాధ్యతలను అప్పగించడము జరిగింది.



ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలువురు నేతలు హర్షము వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో బీజే వై ఏం లో జిల్లా లో కీలక బాధ్యత లను అప్పగించినందుకు తన వంతు తాను పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తానని అన్నారు. అదేవిదంగా జిల్లా అధ్యక్షులు వంశిధర్ రెడ్డి కీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు భారత్ రెడ్డి కీ సహకరించిన బిజెపి నేతలకు కార్యకర్తలు కు పెద్దలకు , అలాగే రాష్ట్ర యువ మోర్చా నాయకత్వానికి మరియు జిల్లా యువ మోర్చా నాయకులకు తనవంతు తాను హృదయపూర్వక కృతజ్ఞతలుతెలుపుతున్నట్లు చెప్పారు . తనపై ఉంచిన నమ్మకాన్ని గౌరవంగా స్వీకరిస్తూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు మరియు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ విజన్‌ను ప్రతి యువతకు చేరవేసే విధంగా కృషి చేస్తాననిచెప్పారు. రానున్న రోజుల్లో బిజెపి వైపే ప్రజలు మొగ్గు చూపుతారని అభి ప్రాయం వ్యక్తం చేసారు.

# నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- 1 కోటి 48 లక్షలతో వాటర్ ట్యాంక్, పైప్ లైన్ నిర్మాణం**
**- వాటర్ పైప్ లైన్ల నిర్మాణం కోసం రోడ్ల తవ్వకాలు చేసే కాంట్రాక్టర్లు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలి.**
**- ప్రజా సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి.**
**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



**కోవూరు /మార్చి విజ్ఞాన్ )** కూటమి నాయకులు, అధికారులు సంయుక్తంగా ప్రజా సమస్యలపరిష్కారమే లక్ష్యంగాపని చెయ్యాలని కోవూరుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు పంచాతీలోని ప్రతి వార్డు సందర్శిస్తానన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిస్థానికనాయకులతో కలిసి కోవూరు పంచాతీలోని 1, 2 వార్డుల సందర్శన సందర్భంగా ఆమె ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా జరిగే అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రజావసరాల సంబంధించిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ శాంతి నగర్ లో జల్ జీవన్ మిషన్ లో భాగంగా 1 కోటి 48 లక్షలతో వాటర్ ట్యాంక్, పైప్ లైన్ నిర్మాణ పనులు కూడా దాదాపు పూర్తయ్యాయని త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తామన్నారు. అలాగే 1, 2 వార్డులలో కొత్తగా వేస్తున్న వాటర్ పైప్ లైన్స్ కోసం రోడ్లు తవ్వేసిన కారణంగా స్థానికులు యిబ్బంది పడుతున్నారని పనులు పూర్తి చేసి ప్రజల రాకపోకలకు వున్న అడ్డకుంలు తొలగించాలని ఆమె అధికారులను ఆదేశించారు. స్థానిక నాయకులు ప్రజావసరాల గుర్తించి ప్రజలతో మమేకమై పని చేయాలని సూచించారు. అధికారులు సైతం ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నిర్లక్ష్యం చూపవద్దని అవినీతి తావివ్వకుండా పనిచేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జవాబుదారితనం వుండాలని అధికారులు,నాయకులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, రూరల్ వాటర్ వర్క్స మరియు విద్యుత్ శాఖా అధికారులతో పాటు, స్థానిక ప్రజా ప్రతినిధులు,కోవూరుమండలం టిడిపిఅధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి మండలం స్థాయి అధికారులు, వివిధ శాఖ అధికారులు కూటమి పార్టీల ముఖ్య నాయకులువిన్నకోట రాఖీ, బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, నాటకరాణి వెంకట్,గోపిరెడ్డి,బెల్లం కొండవిజయ్ కుమార్,, తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

## విపిఆర్ ఫౌండేషన్ దాత్రుత్వములో వాటర్ కూలర్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు /మార్చి విజ్ఞాన్ )** వేసవి కాలంలోదాహర్తని తీర్చేందుకు వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా మసీదులకు తాగునీటి కోసం ముస్లిం మత పెద్దలు చేసిన విన్నపానికి స్పందించి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వాటర్ కూలర్స్ పంపిణీ చేసారు నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని తమ నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇందుకూరుపేట మండలానికి చెందిన రాముడు పాళెం, మైపాడు,పాములవారి పాళెం, కొత్తూరు, పల్లిపాడు, నిడిముసలి మరియు దేవిస్ పేట గ్రామాలకు చెందిన మసీదు పెద్దలకు వాటర్ కూలర్లను అందజేసి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.తమ అభ్యర్థనను మన్నించి మసీదులలో ప్రార్థనలకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చినందుకు ముస్లిం మత పెద్దలు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా అవసరాలను గుర్తించి కుల మతాలకు అతీతంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రజల సమస్యలను గుర్తించి అడిగిన వెంటనే స్పందించే మనసున్న నాయకులని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కు ఆశీర్వచనాలు అందజేశారు.

## ఘనంగాజనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**-పేదరిక కుటుంబానికి 25 కేజీ బియ్యం పంపిణీ**

**విజ్ఞాన్ పత్రిక మణికుమార్ కారంపూడి మార్చి :15)** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని మాచర్ల రోడ్ లోని జనసేన పార్టీ నాయకుడు పాలపోగు బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సంద్ర్భంగా కడియం అనిల్ అనే పేదరిక కుటుంబానికి 25 కేజీలు బియ్యం పంపిణీ చేసిన జనసైనికులు .



జనసేన పార్టీ నాయకుడు పాలెపోగు బాబు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పేదలకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఈరోజు బియ్యం పంపిణీ చేశామని మాచర్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంకా అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్క జన సైనికులు ముందుకు అడుగులు వేసే విధంగా సీనియర్ నాయకులు ముందుకు నడిపించాలని వారు కోరారు. జనసేన పార్టీ అంటే జనాలకు సేవ చేసే పార్టీ అని సమస్యలు ఎక్కడ ఉ ంటే అక్కడ జనసేన పార్టీ పరిష్కారం చేయడంలో ముందు ఉ ంటుందని వారు కొనియాడారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని పోయి విధంగా వారి నిర్ణయాలను ప్రజలు అభినందిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పగిడి కోటయ్య, మేకల రాజేష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026 సిద్ధం!

**-'అవేర్ ద్వారా 4-5 రోజుల ముందుగానే సదరు ప్రాంతాల్లో వేసవి తీవ్రతపై అప్రమత్తం**
**-జిల్లా అధికారులు, వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు**
**-కేసుల నమోదుకు అనుగుణంగా సత్వర చర్యలు**
**-1 71 కోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం!**
**-చికిత్స అందించేందుకు ఉప ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్సీల స్థాయి నుంచి సన్నద్ధత**
**-రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



వేసవి తీవ్రత అంచనాలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఆధారంగా రూపొందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026'పై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ చర్చించారు. వేసవి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తశీ చేయడం, వడ దెబ్బకు గురైతే సదరు లక్షణాలను వెన్వెంటనే గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదించేలా అవగాహన కల్పించడం, ఇలాంటి కేసుల్లో చికిత్స ఎలా అందించాలన్న దానిపై వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి వస్తున్న సలహాలు, సూచనలు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, రాష్ట్రంలోని పరిస్థితులపై వంటి అంశాల గురించి వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, టశీశీస ఝటవ్ఎ ఎవఝఖితీఎవత్ ఎఅతీవష్శీతీ అవవశ్రీఖఝ్ఖ తీవఎఎఎ, ఇతర అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ నేడొక ప్రకటన జారీచేశారు.

**'అవేర్' ద్వారా 4-5 రోజుల ముందుగానే హెచ్చరికలు :** ఆవేర్ ప్లాటుఫామ్ ద్వారా రానున్న 4 నుంచి 5 రోజుల్లో వేసవి తీవ్రత ఎలా ఉంటుందన్న సమాచారం తెలుసుకునేవిధంగా ఏర్పాట్లు జరిగాయి. వాతావరణం కేంద్రాల ద్వారా అందే సమాచారం ఆధారంగా ఏ ప్రాంతాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉశీదో గుర్తిస్తారు. ఈ సమాచారం జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులకు అందుబాటులో ఉంటుంది. దీనికి అనుగుణంగా వీరు చర్యలు తీసుకుంటారు.

**అప్రమత్త చేసేలా :** 27 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 32 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదు జరిగితే...దానిని 'హెచ్చరిక (కాషన్)గా గుర్తిస్తున్నారు. 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 41 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని 'అపాయం-డేంజర్లో ' ఉన్నట్లు, 42 నుంచి 54 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని 'మరింత అపాయం' (వెరీ డేంజర్)గా అవేర్ డిజిటల్ ప్లాటుఫాంలో గుర్తిస్తారు. గతశీలో ( హిస్టారికల్ డేటా ఆధారంగా) ఉష్ణోగ్రతల నమోదు ఆధారంగా కూడా జాగ్రత్తలు తీసుకునేందుకు 'అవేర్' డిజిటల్ ప్లాటుఫారమ్ను కూడా ఉ పయోగిస్తున్నారు. సీజనల్ వ్యాధులను రియల్ టైమ్లో పర్యవేక్షించి, వ్యాధులు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకునేందుకు ఆర్టీజీఎస్లోని 'అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైయిజరీ ఫర్ రిసిలియెంటు ఎకోసిస్టమ్) సేవలను ఇప్పటికే వైద్య, ఆరోగ్య శాఖ వినియోగించుకుంటోంది. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఏయే జిల్లాల్లో, మండలాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉందో మ్యాపింగ్ ద్వారా తెలుసుకునేలా ఏర్పాటుచేశారు ఐహెచ్ఐపీ పోర్టల్ ద్వారా రోజూవారీ డేటా సేకరణ నిర్వహిస్తూ రియలుటైం మానిటరింగ్ చేస్తున్నారు.

**శిక్షణ కార్యక్రమాలతో సన్నద్ధం :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సర్వైలెన్స్ ఆఫీసర్స్, ఎపిడిమియాలజిస్టులు, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్లకు సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026 గురించి వర్చువల్ విధానంలో వివరించారు. వీరి ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి తిరిగి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అలాగే కేంద్ర, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు జాతీయ స్థాయిలో భాగంగా జిల్లాల్లో ఉండే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో వర్చువల్ గా శిక్షణ ఇచ్చారు హీటు స్ట్రోక్ (వడ దెబ్బ) కేసులు ఎలా గుర్తించాలి? పోర్టలు (ఎన్పీసీసీహెచ్ఎచ్-ఐహెచ్ఐపీ)లో ఎలా నమోదు చేయాలి, ఇతర అంశాల గురించి వివరించారు దీనికి అనుగుణంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు కూడా జిల్లా అధికారులకు వివరించారు.

**ముందస్తు జాగ్రత్తలు :** ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బకు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందించేలా ఏర్పాట్లు జరిగాయి. కేసు తీవ్రత అనుసరించి ఉన్నత చికిత్స నిమిత్తం ఉన్నతస్థాయి ఆసుపత్రులకు 108 అంబులెన్సుల ద్వారా తరలించేలా ప్రణాళికలు సిద్ధంచేశారు ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్) ప్యాకెట్లు 1,71,66,381) అన్ని ఆసుపత్రుల్లో సిద్ధంచేశారు. పీహెచ్సీల్లో 50,74,423, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో 16,77,787 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు అవసరాలకు తగ్గట్లు ఐవీ ఫ్లూయిడ్స్ కూడా సిద్ధంచేసినట్లు చెప్పారు.

**సహచర శాఖలతో సమన్వయం :** గర్భిణులు, వృద్ధులు, శిశువులు, నిర్మాణ రంగం కూలీలు, గ్రానైటు, నరేగా వర్కర్స్, ట్రాఫిక్ పోలీసులు, వేసవి తీవ్రతకు ప్రభావితమయ్యే ఇతర రంగాల వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, కార్పొరేషన్, డిజాస్టర్ మేనేజ్మెంటు, పోలీసు, ఫైర్ అండ్ సేఫ్టీ, విద్యుత్తు, గ్రామీణ నీటిపారుదల, విద్యా శాఖ, కార్మిక, ఇతర శాఖల వారితో సమన్వయంతో వ్యవహరించి, వేసవితీవ్రతకు దూరంగా ఉండేలా ప్రజల్లో అవగాహన తేవాలని మంత్రి స్పష్టంచేశారు. వేసవి తీవ్రతకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో జూన్ వరకు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

**కేసుల నమోదు వివరాలు :** రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున కేసుల నమోదు జరిగింది రిపోర్టింగ్ పెరిగేకొద్దీ కేసులు పెరుగుతున్నాయి. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా-1,214, విశాఖ-1,089, కడప-325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి. వేసవి తీవ్రత రాయలసీమ, సముద్రతీర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. 2025లో కోనసీమలో అత్యధికంగా 47.7 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది.

## పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి ముందుగా అల్ ది బెస్ట్ ...!



మీ జీవితాన్ని మీరు కోరుకున్న దారిలో దృఢంగా మార్చు కోవాలంటే ముందున్న ఈ నేల 16 తేదీ రోజులు మీరు మీపై పెట్టుకునే దీక్ష, పట్టుదల, కష్టపడే తపన మీ భవిష్యత్తుకు పునాది వేస్తాయి.ఈరోజు మీరు చూపించే క్రమశిక్షణ,మీరు పెట్టే శ్రమ, మీరు తీసుకునే నిర్ణయాలు,రాబోయే రోజుల్లో మరెంతో మందికి దారి చూపేలా చేస్తాయి. మీ అడుగుజాడల్లో నడిచేలా ప్రేరణ కలిగిస్తాయి.మీ మీద నమ్మకం పెట్టుకోండి, సరైన దారిలో నడిస్తే మీ లక్ష్యం మీ ముందే నిలబడుతుంది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ముఖ్యమైన పరీక్ష రోజు సూచనలు, పరీక్షకు ముందుగా కేంద్రానికి చేరుకోవాలి.హాల్ టికెట్ మరియు అవసరమైన సామగ్రి తీసుకెళ్లాలి. ప్రశ్నాపత్రం వచ్చిన వెంటనే అన్నీ ప్రశ్నలు చదివి, తెలిసిన వాటిని ముందుగా రాయాలి.గుర్తుంచుకోండి: ఆరోగ్యం బాగుంటేనే చదువు బాగా అవుతుంది. ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాయండి. ఆల్ ద బెస్ట్ కరెస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మర్రి అనిల్ కుమార్ సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కారంపూడి.

## నారా లోకేష్ ని కలిసిన నెల్లూరు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు సునీల్...

**బోగోలు : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కావలి అభివృద్ధి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి లు జువ్వల దీన్నె కు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు జిల్లా తెలుగు యువత ఉపాధ్యాయక్షుడు గురం సునీల్ ఈ సందర్భంగా మంత్రి కి తాము గతంలో చెట్టు నీరు, మరియు పలు కాంట్రాక్ట్ వర్క్స పొంది వాటి కోసము అప్పులు తీసుకొని వచ్చి పనులు చేశామని గత ఐదు సంవత్సరాలనుండి ఎలాంటి బిల్స్ రాలేదని కారణం ఇబ్బంది పడుతున్నట్లు మంత్రి లోకేష్ ద్రుష్టి కి తీసుకెళ్లారు.. సానుకూలంగా స్పందించిన లోకేష్ త్వరలో బిల్స్ మంజూరు కు చర్యలు తీసుకుంటామని తెలిపారు...



# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు..!

విజయవాడ రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం (జీవోఎం) నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉ న్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.

**బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:** విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buldings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.